# న్యూజిలాండ్ తెలుగు శతకం



## తటవర్తి శ్రీకళ్యాణ చక్రవర్తి

New Zealand Telugu Association
న్యూజిలాండ్ తెలుగు అసోసియేషన్

తెలుగుమల్లి
TeluguMalli
The Heartbeat of Telugu Mates

1.

శ్రీ పథోదయసంధ్యావిశేషకాంతిఁ

నిరతమాదిగ దర్శించు నేలఁజేరి

జనులు భాషాభిమానులై జయములిడగఁ

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు !! 15 Oct 6:00 PM

శ్రీపథము అంటూ శతకము మొదలు. అది ఆధ్యాత్మికంగా మోక్షపథము , లౌకికంగా సిరుల దారి. అలాంటి శ్రీపథపు ఉదయభానుని వెలుగు మొదటగా దర్శించే న్యూజిలాండు జనులు ( న్యూజిలాండు లో ప్రతి సూర్యోదయం మిగతా ప్రపంచ దేశాలకన్నా ముందు ఉంటుంది , "ఈస్ట్ కేప్" అనే ప్రదేశంలో) చేసే జయ జయధ్వానాలు వింటూ తెలుగు , న్యూజిలాండులో నిలిచి వెలుగులీనుతుంది.

2.

జలజసంభవు ధ్యానమందలరు భాష

హరిహరుల తత్త్వమై నడయాడు భాష

ప్రణవమై ప్రవాసులఁ గాచు పథముఁబట్టి

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు !!

ఓంకారం ప్రణవము. అకార ఉకార మకారాల కలయిక ఓంకారం. త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల తత్త్వం ఓంకారం. అలాగే తెలుగు , బ్రహ్మదేవుని ధ్యానంలో కొలువై , హరిహరుల అభిన్న

**47.**

**విలువనెరుగని వారికిన్ వెన్నెలైన**

**కమిలి మసిబారిన ధవళ కాంతిసమముఁ**

**తన నిజద్యుతిన్ మదిదాల్చు ఘనులఁగావఁ**

**నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు**

విలువ తెలియని వారు , వెన్నలను చూసినా , ' ఆ ఏముంది, కాస్త మసిబారిని చందమామ వెలుగే కదా ' అని కొట్టిపారేయగలరు . కాని విలువ తెలిసినవారికి అది ఒక గొప్ప విషయం , అలా తన నిజమైన కాంతిని తెలుసుకున్న ప్రవాసుల మధ్య తెలుగు భాష వెలుగుతోంది.

**48.**

**చరిత దర్శించి కీర్తించు జనులుపిలువఁ**

**సుంత వాత్సల్యమున్ గోరు సుతులదారిఁ**

**భువనవిజయమౌ తనుఁగొల్చు కవులకొరకు**

**నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు**

చరిత్రను చూసి తన గొప్ప కీర్తించు వారు పిలుస్తూంటే , తన వాత్సల్యాన్ని కోరుకుంటున్న బిడ్డలున్న దారిలో , భువనవిజయాలు నిర్వహించుకుంటూ మురిసిపోతున్న ప్రవాసకవుల కొరకు , తెలుగు న్యూజిలాండు దారి పట్టింది .

58.

సమరపు కొమరంభీముని సాహసంబుఁ

జాతి నరనరంబులనిల్పి శక్తినివ్వఁ

వీరగాథల కవితల తేరునెక్కి

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

కొమరం భీముని వంటి సాహసవీరుల కథలు , కవితలై , జాతి నరనరాల్లోనూ వీరత్వాన్ని నింపేవిధంగా మన తెలుగు భాష కవితారూపంగా దర్శనమిస్తోంది.

59.

రతనముల్రాసులై పొంగు గతముమెఱయ

దేవరాయని సీమఁ విదేశమందు

యాసలో దాచి కీర్తులనలర జేయ

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

భాష ఎంత ముఖ్యమో యాస కూడా అంతే ముఖ్యం. రతనాలసీమ అయిన రాయలసీమ విదేశంలో కూడా తన ఠీవి , మన తెలుగువారి యాసలో నిలిచి పరిఢవిల్లుతోంది.

80.

బంధుతతిఁ పిల్వనొక్కొక్క వరుస గలదు

వేళకొక్కొక్క నానుడి విరియగలదు

పలుకఁ ధారాళమై పొంగు భాష మనది

నిలిచి న్యూజిలాండు మదిలో తెలుగు వెలుగు

మామ , అత్త , బాబయ్ , పిన్ని ఇలా పిలుచుకోడానికి చాలా వరుసలు ఉన్న భాష( కేవలం ఆంటీ అంకుల్ మాత్రమే ఉన్న పిసినారి కాదు) , కావాల్సిన చోట చెప్పకోడానికి బోలెడు సామెతలు ఉన్నాయి. ఒక్క సారి పలికితే చాలు ధారాళమైన ప్రవాహంలా పొంగేది మన భాష.

81.

ధనము మెండని దర్పంబు దాల్చి ,బుధులఁ

గొనదగు వస్తుచయముగ మనసునెంచు

ధన కులాంధులు మెలగని తలముగనుక

నిలిచి న్యూజిలాండు మదిలో తెలుగు వెలుగు

పండితులను గౌరవించుకునే పద్ధతి ఒకటి ఉంది , వారు కేవలం డబ్బుకోసం విద్యని ప్రదర్శించే వారు కాదు. కానీ డబ్బు ఎక్కువైన ఈ రోజుల్లో , పండితులను కూడా అంగడి వస్తువుల్లా ఇంత ధరకు కొనుక్కోవాలనే తలపు లేకుండా కేవలం వారి విద్వత్తుని గౌరవించుకోవాలనే తపన ఇక్కడి ప్రవాసుల్లో

102.

పదములందించు గురువయ్యె పరమశివుడు

తలపు జనియింప జేసె విధాత కరుణ

కలముఁ మాధవుడు నడుప కావ్యమగుచు

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

103.

దివ్యగోదావరీ ఛటల్ దిశలఁజేరి

తెచ్చె గోపూరి సొగసు విదేశమునకు

పొంగి పద్యముల్ ప్రవహించె బుధులు వినగఁ

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

106.

వ్రాయ నాదెళ్ళ వెంకటరావు కవితఁ

నాడు గోపూరులో నిల్పె నయముమీఱ

నేడు తటవర్తి శతకమై నివ్వటిల్లఁ

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

కీర్తిశేషులు నాదెళ్ళ వెంకటరావు గారు , సంస్కృతాంధ్రములలో గొప్ప కవి, పౌరాణికులు, కృష్ణభక్తులు, ఋషితుల్యులు . వారు నా ముత్తాతగారు.

107.

నన్నయాదులు ఋషులు ప్రసన్నులవగ

దిగ్గజంబుల్ మురిసి పంప దీవెనలను

నూత్నశతకమై కవిరాజనుతులుగొనుచు

నిలిచి న్యూజిలాండు మదిలోన్ తెలుగు వెలుగు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/New+Zealand+Telugu+Satakam**

* * *